ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): ఇందిరమ్మ ఇండ్లు, జీవో నంబర్ 76 లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. 'ప్రజావాణి'లో వచ్చిన భూమి సంబంధ ఫిర్యాదులు, జీవో నంబర్ 76, పోడు భూముల సమస్యలపై, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై ఆయన బుధవారం జిల్లాలోని ఆర్డీవోలు, తహసీల్దార్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులపై త్వరగా నివేదికలు ఇవ్వాలని, ప్రజల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జీవో నంబర్ 76 ప్రకారం వచ్చిన దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన-పరిష్కారం-తిరస్కరణ తదితర సమగ్ర వివరాలతో నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి అవకతవకలు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

రహదారిని పట్టించుకోరా..?

అధికారుల తీరుపై బీఆర్ఎస్ మండిపాటు

ప్రమాదకరంగా ఉన్న రహదారిని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నేతలు

దుమ్ముగూడెం, నవంబర్ 27: ప్రధాన రహదారి ఇసుక లారీల కారణంగా పూర్తిగా మరమ్మతులకు గురైనా అధికారులు పట్టించుకోరా అని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. బుధవారం భద్రాచలం-పర్ణశాల వెళ్లే ప్రధాన రహదారి మరమ్మతులకు గురికావడంతో వారు పరిశీలించి ప్రభుత్వ పనితీరును విమర్శించారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కణితి రాముడు, ఎండీ.జానీ పాషా, బొల్లి వెంకట్రావు, దామెర్ల శ్రీనివాసరావు, భూక్యా చందు, రావులపల్లి పృథ్వీ, నోముల రామిరెడ్డి, వాగే కృష్ణ, కుమ్మరికుంట సూర్య, జిలకర గంగరాజు, మారెళ్ల కిరణ్, బానోత్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వేటు

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

చుంచుపల్లి, నవంబర్ 27: విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వేటు తప్పదని అధికారులను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఆయన బుధవారం రాత్రి చుంచుపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందించడంలో, అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు ఉంటాయన్నారు. వివిధ శాఖల అధికారులపై ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. అవి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.

గిరిజనుల దీక్ష విరమణ

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న గిరిజనులు

పాల్వంచ, నవంబర్ 27: కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో రిలే నిరాహార దీక్షలను గిరిజనులు బుధవారం విరమించారు. కేటీపీఎస్ కాలుష్య ప్రభావిత గిరిజన గ్రామాలు నాలుగింటిలో ఐటీడీఏ ఎంపిక చేసిన 39 మంది గిరిజనులకుగాను కేవలం ముగ్గురికే బూడిద అమ్ముకునే అవకాశాన్ని టీజీ జెన్‌కో ఇచ్చింది. దీనిని నిరసిస్తూ మిగిలిన వారు కొన్ని రోజులుగా దీక్ష చేస్తున్నారు. దీనిని టీజీ జెన్‌కో యాజమాన్యం దృష్టికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఐటీడీఏ పీవో రాహుల్ తీసుకెళ్లారు. దీంతో యాజమాన్యం స్పందిస్తూ, బూడిద అమ్ముకునేందుకు మొత్తం 39 మంది గిరిజనులకు అవకాశమిచ్చింది. దీంతో, గిరిజనులు దీక్ష విరమించి, అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఎస్సీ, ఎస్టీ, వడ్డెర కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ధర్మసోత్ చందర్, నాయకులు బట్టు రవి, బట్టు పర్షా, భూక్యా చందూనాయక్, చందర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

KLR COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
(Approved by AICTE, New Delhi, Affiliated to JNTUH, Recognised by Govt. of Telangana & Accredited by NBA)
BCM ROAD, PALONCHA – 507115 , BHADRADRI KOTHAGUDEM (DIST).
Phone:8096951481 E. Mail: klrcetprincipal@gmail.com
Advt. No. KLRT/08/2024 Date : 28.11.2024
WALK-IN-INTERVIEW
Principal, Professors, Associate Professors, Assistant Professors and **Admin Staff.** Departments: **B.Tech** (Civil, EEE,Mechanical, CSE, CSE (AI&ML), CSE (Data Science), Mining) / **M.Tech** (Civil, EEE, ECE, CSE) / **MBA / S&H** (Maths, Physics, Chemistry, English).Pay Scale & Qualification as per AICTE norms. Eligible candidates are requested to mail your resumes to secretary@klr.ac.in.
CHAIRPERSON

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

'దీక్షాదివస్'ను విజయవంతం చేయాలి

అశ్వాపురం : సమావేశంలో మాట్లాడుతున్న కోడి అమరేందర్



మణుగూరు టౌన్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

ఇల్లెందు, నవంబర్ 27: ఈ నెల 29న 'దీక్షాదివస్'ను జయప్రదం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు, ఉద్యమ నేత దండిగాల రాజేందర్ కోరారు. ఆయన బుధవారం ఇల్లెందులో విలేకరులతో మాట్లాడారు. 'తెలంగాణ వచ్చుడో-కేసీఆర్ చచ్చుడో' నినాదంతో ప్రత్యేక తెలంగాణ సాధన కోసం 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టారని చెప్పారు. దీనికి గుర్తుగా, ఈ నెల 29న కొత్తగూడెంలో జరిగే 'దీక్షాదివస్'ను పార్టీ శ్రేణులు, తెలంగాణవాదులు విజయవంతం చేయాలని కోరారు.

కొత్తగూడెం (నమస్తే తెలంగాణ), నవంబర్ 27: 'దీక్షాదివస్'ను బీఆర్ఎస్ శ్రేణులు జయప్రదం చేయాలని నాయకుడు వనమా రాఘవేందర్‌రావు కోరారు. కొత్తగూడెంలో బుధవారం ఈ కార్యక్రమ సన్నాహక సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్, నాయకులు భూక్యా సోనా, బదావత్ శాంతి, కొట్టి వెంకటేశ్వర్లు, అంబుల వేణు, రుక్మాంగదర్ బండారి, అన్వర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి, నవంబర్ 29: ఈ నెల 29న కొత్తగూడెంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో జరిగే 'దీక్షాదివస్'ను జయప్రదం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్ కోరారు. ఆయన బుధవారం టేకులపల్లిలో విలేకరులతో మాట్లాడారు.

దమ్మపేట, నవంబర్ 27: 'దీక్షాదివస్'ను బీఆర్ఎస్ శ్రేణులు విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల కార్యదర్శి దొడ్డా రమేష్ కోరారు. ఆయన బుధవారం పార్టీ సమావేశంలో మాట్లాడారు.

మణుగూరు టౌన్, నవంబర్ 27: 'దీక్షాదివస్'ను బీఆర్ఎస్ శ్రేణులు విజయవంతం చేయాలని పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు కోరారు. బుధవారం పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు కుంట లక్ష్మణ్, బొలిశెట్టి నవీన్, అక్కి నరసింహారావు, ఆవుల నరసింహారావు, ముద్దంగుల కృష్ణ, ఏనిక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, నవంబర్ 27: జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం తలపెట్టిన దీక్షా దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త గులాబీ చొక్కాలు ధరించి ద్విచక్రవాహనాలపై వచ్చే వారు గులాబీ జెండాలు కట్టుకుని ర్యాలీగా బయలుదేరి రావాలని కారారు.

అశ్వాపురం, నవంబర్ 27: దీక్షా దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని 29న జిల్లా బీఆర్ఎస్ తెలంగాణ భవన్‌లో నిర్వహించే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కంచుగట్ల వీరభద్రం, ఈదర సత్యనారాయణ, కందుల కృష్ణార్జునరావు, వెన్న అశోక్‌కుమార్, నేలపట్ల సత్యనారాయణరెడ్డి, నక్కనబోయిన పాపారావు, చుంచు రామ్మూర్తి, కంసాని సత్యనారాయణ, శివారపు డాక్టర్ బాబు, నజీర్, సోను, నయీమ్ పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, నవంబర్ 27: ఈ నెల 29వ తేదీన జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కుంట లక్ష్మణ్, బొలిశెట్టి నవీన్, అక్కి నరసింహారావు, ఆవుల నరసింహారావు, ముద్దంగుల కృష్ణ, ఏనిక ప్రసాద్, కాటబోయిన సుజాత, ఉప్పుతల రామారావు, బర్ల సురేష్, మాజీ వార్డు మెంబర్ కలగూర శంకర్, హబీబ్, మూసపాటిపల్లి రమేష్ పాల్గొన్నారు.

పోటు ప్రసాద్‌కు నివాళి

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 27: సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సంతాప సభ బుధవారం పార్టీ స్థానిక కార్యాలయంలో జరిగింది. చిత్రపటానికి నియోజక వర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గన్నిన రామకృష్ణ, వగ్గెల అర్జునరావు, పఠాన్ జలాల్, దోమల అనిల్, అబ్బాస్, జోసెఫ్ రాజు, బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట రూరల్, నవంబర్ 27: సీపీఐ దమ్మపేట కార్యాలయంలో పోటు ప్రసాద్ సంతాప సభ జరిగింది. చిత్రపటానికి పార్టీ మండల కార్యదర్శి సుంకిపాక ధర్మా, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వంటల పోటీలు

వంటల పోటీలను పరిశీలిస్తున్న అధికారులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 27: పీఎం పోషణ్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లోని వంట వర్కర్లకు ఆనందఖని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లా స్థాయి వంటల పోటీలు జరిగాయి. మండల స్థాయి పోటీల్లో ఎంపికైన 23 మంది పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, రుచికరమైన-నాణ్యమైన వంటకాలను తయారు చేశారని అధికారులు మెచ్చుకున్నారు. బడి పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని ఇలాగే అందించాలన్నారు. జిల్లా విద్యా కో ఆర్డినేటర్లు సైదులు, సతీష్‌కుమార్, శ్యామల, ఆస్మా, రాంబాబు పాల్గొన్నారు.

వారాంతపు సంత ప్రారంభం

సంతను ప్రారంభిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

ఆళ్ళపల్లి, నవంబర్ 27: మండల కేంద్రం జీసీసీ సమీపంలోని బతుకమ్మ ఘాట్ వద్ద నిత్యావసర, కూరగాయాలు అందుబాటులో ఉండేలా వారాంతపు సంత ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి శిరీష పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ప్రతి బుధవారం సంత నిర్వహించడం సంతోషకరమని, గ్రామాల్లో కూరగాయాల సాగు ప్రోత్సహిస్తూ వ్యాపారాలు అభివృద్ధి చెందాలన్నారు. ఎంపీవో సీతారామరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'భగీరథ'లో అంతరాయం

కొత్తగూడెం టౌన్, నవంబర్ 27: జిల్లాలోని ముల్కలపల్లి మండలం రామచంద్రాపుం గ్రామం వద్ద సీతారామ ప్రాజెక్ట్ పనులు చేస్తున్న కారణంగా మిషన్ భగీరథ నీటి సరఫరాలో గురువారం నుంచి అంతరాయం ఉంటుందని మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజినీర్ నళిని ఒక ప్రకటనలో తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు, సత్తుపల్లి మండలానికి ఈ నెల 28 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని వివరించారు. ప్రజలు సహకరించాలని కోరారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

బూర్గంపహాడ్, నవంబర్ 27: పేకాట స్థావరంపై జిల్లా టాస్క్‌ఫోర్స్, బూర్గంపహాడ్ పోలీసులు దాడి చేసిన ఘటన మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులతో పాటు బూర్గంపహాడ్ ఎస్సై రాజేష్ పేకాట స్థావరంపై దాడిచేశారు. ఈ దాడిలో నలుగురు పేకాటరాయుళ్లు, రూ.29వేల నగదు, మూడు సెల్‌ఫోన్లు, నాలుగు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో మరో నలుగురు పరారైనట్లు ఎస్సై తెలిపారు.

వలస ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ

వలస ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

పినపాక (కరకగూడెం), నవంబర్ 27: కరకగూడెం మండలంలోని నీలాద్రిపేట వలస ఆదివాసీలకు కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఆదర్శ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏడూళ్ళబయ్యారం సీఐ వెంకటేశ్వర్లు వలస ఆదివాసీలకు దుస్తులు, బెడ్ షీట్స్, చాపలు, వాటర్ బాటిల్స్, డోర్ కర్టెన్స్, బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరకగూడెం ఎస్సై రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ వద్ద మందులు సీజ్

టేకులపల్లి, నవంబర్ 27: మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో ఆర్ఎంపీ వైద్యుడి క్లినిక్‌ను జిల్లా ఔషధ తనిఖీ అధికారి సిహెచ్ సంపత్‌కుమార్ బుధవారం తనిఖీ చేశారు, అనుమతులు లేకుండా నిల్వ చేసిన రూ.15వేల విలువైన అల్లోపతి మందులను సీజ్ చేశారు.

తెలంగాణ ఉద్యమకారుడు సూరిబాబు మృతి

పాల్వంచ, నవంబర్ 27: తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు, పాస్టర్స్ అసోసియేషన్ నాయకుడు పొదిల సూరిబాబు తీవ్ర అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. సూరిబాబు మృతిపై మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్/ఇల్లెందు, నవంబర్ 27: ఇల్లెందు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బోటనీ లెక్చరర్ పోస్టును ఈ విద్యాసంవత్సరం చివరి పని దినం వరకు అతిథి అధ్యాపక విధానం ద్వారా భర్తీ చేయనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హతగల వారు డిసెంబర్ 4వ తేదీలోగా ఐడీవోసీలోని తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

గిరిజనుల భూసమస్యను పరిష్కరించాలి

అశ్వారావుపేట, జనవరి 27: మండలంలోని కన్నాయిగూడెం గ్రామ గిరిజనుల భూ సమస్యలను ఐటీడీఏ అధికారులు వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొక్కెరపాటి పుల్లయ్య డిమాండ్ చేశారు. పార్టీ స్థానిక కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఏజన్సీలో 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. గ్రామంలో సర్వే నంబర్ 1996కు పూర్వ పట్టాలు పొందిన 400 మంది గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు ప్రభుత్వం నేటికీ హక్కు పట్టాలు ఇవ్వకుండా ఇబ్బందులపాలు చేస్తున్నదని మండిపడ్డారు. సర్వే నంబర్లు 911, 1228, 104, 108లోని పూర్వ పట్టాలున్న సాగుదారులను రెవెన్యూ అధికారులు ధరణిలో నమోదు చేయడం లేదని చెప్పారు. నారంవారిగూడెంలో 1600 ఎకరాల ప్రభుత్వ భూమిని వీఎస్ఎస్‌లకు అప్పగించాలని కోరారు. నాయకులు బి.చిరంజీవి నాయుడు, సోడెం ప్రసాద్, మడిపల్లి వెంకటేశ్వరరావు, తుర్సం శ్రీను, వర్సా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి జీఎం ఆనంద్‌కు సన్మానం

టేకులపల్లి, నవంబర్ 27: సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎమ్ జాన్ ఆనంద్, ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయనను కేఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది బుధవారం వీడ్కోలు, సన్మాన సభ నిర్వహించారు. డీజీఎం (పర్సనల్) జీవీ మోహన్‌రావు, గని మేనేజర్ సొరబ్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ 'కుటుంబీకుల' వన భోజనాలు

ఇల్లెందు, నవంబర్ 27: ఆర్టీసీ ఇల్లెందు డిపోలో అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబీకులంతా బుధవారం కార్తీక మాస వన భోజన మహోత్సవం జరుపుకున్నారు. రీజినల్ మేనేజర్ సరిరాం, డిప్యూటీ రీజినల్ మేనేజర్ పవిత్ర, డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల నాయకుడికి నివాళి

దుమ్ముగూడెం, నవంబర్ 27: ప్రజలు, రైతాంగ సమస్యలపై ఉద్యమించిన మందపాటి అనంత జయరామిరెడ్డికి సీపీఐ నాయకులు బుధవారం ఆయన స్థూపం వద్ద నివాళి అర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి రావుల పల్లి రవికుమార్, మందపాటి సుధాకర్‌రెడ్డి, కిలిమి ఎల్లారెడ్డి, లింగయ్య, అంజిరెడ్డి, చందు, బోల్లోజు వేణు, రాచకొండ సురేష్, గంధం రామకృష్ణ, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు వైద్య పరీక్షలు

పాల్వంచ, నవంబర్ 27: పాల్వంచ సబ్ డివిజన్‌లోని పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబీకులకు బుధవారం మెగా వైద్య శిబిరం ఏర్పాటైంది. వివిధ వైద్య విభాగాల నిపుణులు సేవలందించారు. దీనిని పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్ ప్రారంభించారు. సీఐలు వినయ్‌కుమార్, కరుణాకర్, ఎస్సైలు సుమన్, సురేష్, రాజశేఖర్, రాజేష్, యయాతి రాజు, జీవన్‌రాజు, వైద్య నిపుణులు ముక్కంటేశ్వరరావు, యుగంధర్ రెడ్డి, కోరా తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, నవంబర్ 27: భద్రాచలంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలు నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

మాజీ ఎమ్మెల్యే మెచ్చా పర్యటన

దమ్మపేట, నవంబర్ 27: మండలంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం పర్యటించారు. మల్కారంలో నల్లపు వెంకటరమణ పెద్ద కర్మకు హాజరయ్యారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు అంకత ఉమామహేశ్వరరావు, రూప్ సింగ్, చిట్టిబాబు, బత్తుల నాగబాబు, శ్రీరాముల ప్రసాద్, తిరువీధుల జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

ఐఐఎస్ఎఫ్‌కు కాకర్ల ఉపాధ్యాయుడు ఎంపిక

సంపత్‌కుమార్

జూలూరుపాడు, నవంబర్ 27: అస్సాం రాష్ట్రంలోని గౌహతి ఐఐటీలో ఈ నెల 30 నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు ఇండియన్ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ జరగనుంది. ఇందులో జరిగే టీచర్స్ వర్క్‌షాప్‌నకు జూలూరుపాడు మండలం కాకర్ల ఉన్నత పాఠశాల ఫిజిక్స్ టీచర్ బి.సంపత్ కుమార్ ఎంపికయ్యారు. ఆయనకు ఐఐఎస్ఎఫ్ నుంచి ఆహ్వాన పత్రం అందింది. 'బోధనలో మెళకువలు' అంశంపై గోష్ఠిలో ఆయన పాల్గొంటారు. ఆయనను డీఈవో వెంకటేశ్వరా చారి, జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు, ఏఎంవో నాగరాజశేఖర్, ఎంఈవో జుంకీలాల్, కాకర్ల హెచ్ఎం సంజీవరావు అభినందించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మాట్లాడుతన్న తహసీల్దార్ రాఘవరెడ్డి

మణుగూరు టౌన్, నవంబర్ 27: విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతతో ఉండాలని, ప్రభుత్వం మెనూ తప్పని సరిగా పాటించాలని అధికారులు సూచించారు. మణుగూరు మండలం రామానుజవరం పంచాయతీలోని కొండాయిగూడెం ఉన్నత పాఠశాలను బుధవారం తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంఈవో స్వర్ణలత, ఎంపీవో పల్నాటి వెంకటేశ్వర్లు మధ్యాహ్న భోజనం తయారీ, వడ్డించే విధానాన్ని తనిఖీ చేశారు. అనంతరం రికార్డులు పరిశీలించి హెచ్ఎంకు సూచనలు చేశారు.

ఆదివాసీ ప్రజల సంక్షేమమే లక్ష్యం : డీఎస్పీ

మాట్లాడుతున్న డీఎస్పీ చంద్రభాను

గుండాల, నవంబర్ 27: ఇల్లెందు సబ్ డివిజన్ పరిధిలోని ఆదివాసీ ప్రజల సంక్షేమమే పోలీసుల లక్ష్యమని డీఎస్పీ చంద్రభాను అన్నారు. కొమరారం స్టేషన్ పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో గుండాల హాస్పిటల్ సిబ్బంది వారి సహకారంతో కొమరారం పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మోగా వైద్య శిబిరాన్ని డీఎస్పీ చంద్రబాను ప్రారంభించారు. కార్యక్రమంలో గుండాల సీఐ.రవీందర్, ఎస్సై సోమేశ్వర్, గుండాల పీహెచ్‌సీ వైద్యులు మనీష్ రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలల్లో వైద్య శిబిరాలు

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ దినేష్

టేకులపల్లి, నవంబర్ 27: మండలంలోని మహాత్మ జ్యోతీరావు బాపూలే, ఏకలవ్య పాఠశాలల్లో బుధవారం వైద్య శిబిరాలను సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దినేష్ నిర్వహించారు. వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత చలి కాలంలో జలుబు, దగ్గు, జ్వరం చాలా వేగంగా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తున్నదని చెప్పారు. ఈ సమస్యలతో బాధపడుతున్న వారు మాస్క్ ధరించాలని, శానిటైజర్ ఉపయోగించాలని సూచించారు. ఈ చలి కాలంలో చల్లటి పదార్థాలను తీసుకోరాదని, వ్యాధి నిరోధక శక్తిని పెంచే సీ-విటమిన్ ఎక్కువగా ఉండే సిట్రస్ జాతి పండ్లను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం రవీందర్, వైద్య సిబ్బంది దేవ, రేష్మ, తార, స్వప్న, సులోచన, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉపాధ్యాయుల నిరసన

నల్ల బ్యాడీలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

టేకులపల్లి, నవంబర్ 27: సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసును రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించకపోవడాన్ని నిరసిస్తూ స్థానిక కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బి.సంతు తదితరులు పాల్గొన్నారు.

కేటీపీఎస్ ఏడోదశ రీజినల్ అధ్యక్షుడిగా దంచనాల

పాల్వంచ, నవంబర్ 27: టీఆర్‌వీకేఎస్ కేటీపీఎస్ ప్రాంతీయ కార్యాలయంలో తోట కోటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం జరిగింది. కేటీపీఎస్ ఏడోదశ రీజినల్ అధ్యక్షుడిగా దంచనాల రాంబాబును ఏకగ్రీవంగా ఎన్నుకుంది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్, నాయకులు ఆర్.శ్రీనివాస్, ముత్యాల రాంబాబు, సాధిక్ పాషా, రవికుమార్, సుభాని తదితరులు పాల్గొన్నారు.